సంక్రాంతి సంబరాలు ప్రాచీన సాంప్రదాయమే..

డీసీసీబీ చైర్మన్ చిన రామనాయుడు
ఆకట్టుకున్న గంగిరెడ్లు, తోడపెద్దుల ప్రదర్శనలు
ఉత్సాహంగా తిలకించిన నాయకులు ప్రజలు

విశాలాంధ్ర-వేపాడ : సంక్రాంతి సంబరాలు నాటి ప్రాచీన కాలం నుండి వస్తున్న సాంప్రదాయమేనని అలాగే రైతులు తమ ఆరుగాలం కష్టించిన ఫలితంను సంక్రాంతి సంబరాల రూపంలో ఉట్టి పడేలా జానపద కళలు సాంస్కృతిక కార్యక్రమాలు పాడిపంటలు సుభిక్షంగా ఉండేలా సంక్రాంతి సంబరాల రూపంలో వెలువరించి ఆనందోత్సాహాల నడుమ జరుపుకునే పండగను సంక్రాంతి సంబరాలని డిసిసిబి చైర్మన్ వేచలపు వెంకట చిన రామునాయుడు అన్నారు.అలాగే నేటి సమాజంలో పాశ్చాత్య ధోరణులు రాను రానూ పెచ్చుమీరిపోతున్న నేపథ్యంలో నాటి సాంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఆనాటి గ్రామీణ కళలు కూడా అంతరించిపోతున్నాయి. నేటి యువతరానికి వాటిని మనం పరిచయం చేయాలే తప్ప వాటి విశిష్టత ప్రాముఖ్యతను వారు తెలుసుకునే పరిస్థితి లేదు.ప్రపంచమంతా డబ్బు చుట్టూ తిరగడం, సాంకేతిక విప్లవం పేరిట మానవ సంబంధాలు మంటకలిసి పోవడం, బంధాలు అనుబంధాలు సెల్ ఫోన్లకే పరిమితం కావడం వంటి పెను మార్పులు గ్రామీణ కళలు,సాంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోతున్న తరుణంలో మండలంలోని నీలకంఠరాజపురం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, ప్రస్తుత జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ వేచలపు వెంకట చిన రాము నాయుడు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామీణ సాంప్రదాయాలకు తెరతీసి ఆదివారం సంక్రాంతి సంబరాలను గ్రామంలో అద్భుతంగా నిర్వహించి జీవం పోశారు. రైతు కుటుంబం నుంచి వచ్చిన చిన రాము నాయుడు ముందుగా నాటుబండి సవారిలో గ్రామంలో కలియతిరిగి ఆనాటి రైతువారి జీవన విధానంలకు పునర్జీవం పోశారు. అలాగే చినగుడిపాల గ్రామ సర్పంచ్ బోజంకి రాము నాయుడు సారథ్యంలో రప్పించిన రెండు తోడపెద్దుల కళా బృందాలు సింహాద్రి అప్పన్న భక్తి గీతాలతో ఇచ్చిన ప్రదర్శనలు అందరినీ విశేషంగా అలరించాయి. అలాగే గంగిరెడ్ల వారి సన్నాయి రాగాలు, వారి వేషధారణలు గ్రామీణ కళలకు జీవం పోసాయి. అలాగే గ్రామంలోని యువత సారథ్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు సంక్రాంతి సంబరాలకు శోభను సంతరించుకునేల చేశాయి. అనంతరం ఆరుగాలం రైతులు ఎంతో కష్టపడి పంటలు పండించి వాటిని ఇళ్లకు చేర్చడం, వాటిని గిట్టు బాటు ధరలకు అమ్మకాలు సాగించడం వంటి సంతోషకర సమయంలో వస్తున్న సంక్రాంతి పండుగను ఆనందంగా జరుపుకునే గ్రామీణ ప్రాంత ప్రజలు గ్రామీణ కళలు,సాంప్రదాయాల మేరకు కోడి పందాలు జరుపు కోవడం కూడా అనాదిగా వస్తోంది. కానీ పాలకులు వీటిని నిర్వహించడంలో ప్రాంతీయ భేదం చూపుతుండడం వల్ల ఉత్తరాంధ్ర జిల్లాల్లో పూర్తిగా అంతరించి పోయాయనే చెప్పాలి. ఈ నేపథ్యంలో ప్రజలకు పాలకులకు వాటిని గుర్తు చేస్తూ చిన రాము నాయుడు రెండు కోడి పుంజులను మొగ్గించి కనీసం దేవతా మూర్తుల తీర్థాల సందర్భంగా అయినా గ్రామీణ కళలు సాంప్రదాయాలకు పునర్జీవం పోయాలని బహిరంగంగా కోరిన నేతగా చిన రాము నాయుడును పేర్కొన్నవచ్చు. కాగా ఎంతో ఉత్సాహంతో నిర్వహించిన సంక్రాంతి సంబరాలను తిలకించేందుకు తండోపతండాలుగా నాయకులు ప్రజలు తరలి రావడం విశేషం...

దట్టంగా... పొగమంచు
ఆందోళనలో జీడి, మామిడి రైతులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శీతకాలం ఇంచు మించుగా చివరిదశకు చేరడంతో గత వారం రోజులుగా జిల్లావ్యాప్తంగా పొగ మంచు కురుస్తుంది. దీనివల్ల వాహనదారులు ప్రయాణికుల సమస్యలు అన్ని,ఇన్ని కావు గత మూడు రోజులుగా పొగ మంచు తీవ్రత విపరీతంగా ఉండడంతో ఉదయం 8 దాటినా సరే బయటికి రాని పరిస్థితి ఏర్పడింది. పండగ నేపథ్యంలో ప్రయా ణాలు చేసేవారు తప్పనిసరిగా శీతాకాల దుస్తులు వేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోపక్క తీవ్ర పొగమంచు కారణంగా జిల్లావ్యాప్తంగా ఉన్న 76,836 ఎకరాలు ఉన్న మామిడి తోట రైతులు, 15,037 ఎకరాల జీడి పంట రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కచ్చితంగా దీనికి సంబంధించిన జాగ్రత్త లు తీసుకోవాలని ఇప్పటికే అధికారులు సూచిస్తున్నారు. ఏది ఏమైనా పనికి ఈ పొగ మంచు కారణంగా జిల్లా వాసులంతా తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారు

మంత్రి బొత్స సత్యనారాయణ సత్య గోశాల సందర్శన

విశాలాంధ్ర-విజయనగరంటౌన్: కనుమ పండుగను పురస్కరించుకొని సోమవారం సత్యా కళాశాల యాజమాన్యం చైర్మన్ బొత్స సత్యనారాయణ, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి, కుటుంబ సభ్యులు సీతం కళాశాలలో గల సత్య గోశాల సందర్శించి, గో సేవ చేసి గోమాతలకు పూజ చేసి, అందరూ ఆయుష్, ఆరోగ్యాలతో సంతోషంగా, భోగభాగ్యాలతో ఆనందంగా ఉండాలని, దూడూ బసవన్నతో మేళ తాళాలతో, మంగళ హారతులతో, వేద పండితులతో ప్రార్థన జరిపారు.

చింతాడలో ఫ్లెక్సీల రగడ
వైకాపా వర్గంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన టీడీపీ

విశాలాంధ్ర-జామి: ఇప్పటివరకు మండలంలో అధికార వైకాపా, టీడీపీ ల మధ్య లేని కొత్త వైరం మొదలైంది. మండలంలోని చింతాడ గ్రామంలో ఫ్లెక్సీల చించివేత ఇరు పార్టీల మధ్య ఘర్షణలకు తావిస్తోంది. తమను ఉద్దేశ్యపూర్వకంగానే అధికార పార్టీకి చెందని నేతలు అవమానిస్తున్నారని టీడీపీ నేతలు ఆవేదన చెందుతున్నారు. ఈనేపథ్యంలోఆదివారం రాత్రి టీడీపీ ఫ్లెక్సీల తొలగింపు వివాదం చివరకు పోలీసులకు ఫిర్యాదు వరకు వెళ్ళింది. వివరాల్లోకి వెళితే చింతాడ గ్రామంలో శ్రీమల్లిఖార్జున స్వామి జాతర జరుగుతున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన బాలాజీ తదితరులు తమ అభిమాన నేతల ఫొటోలతో కూడిన శుభాకాంక్షల ఫ్లెక్సీలను ఆదివారం రాత్రి ఏర్పాటుచేసారు. ఇది తెలుసుకున్న గ్రామంలోని వైకాపా నేతలు అక్కడకు చేరుకుని ఫ్లెక్సీల ఏర్పాటును అడ్డుకున్నారు. ఇదే సమయంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం మొదలయింది. ఈసందర్భంగా కొందరు టీడీపీ ఫ్లెక్సీలను ధ్వంసం చేసారు. ఇది తెలుసుకున్న గ్రామస్థులు రాత్రంతా ఆందోళనతో గడిపారు. సోమవారం ఈవిషయాన్ని మండల టీడీపీ నేతలు రెడ్డి పైడిబాబు, మాజీ జెడ్‌పిటిసి బండారుపెదబాబులకు తెలియజేయగా వారి సహకారంతో చింతాడ టీడీపీ నేతలు జామి పోలీసు లకు ఫిర్యాదుచేసారు. గ్రామంలో తమ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయకుండా అడ్డుకుంటున్నారని, తమపై దాడులు చేస్తున్నారని, తమకు ప్రాణహానీ ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ ఫ్లెక్సీల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.

తెలుగు సాంప్రదాయ వేషధారణలో ఉపాధ్యాయులు

విశాలాంధ్ర -బొబ్బిలి: తెలుగు ప్రజల ఆచార సంప్రదాయాలు పాటిస్తూ వాటి ని కాపాడుకోవాల్సిన భాద్యత తెలుగు ప్రజాలమైన మనపై ఉన్నదని నారాయణ ప్పవలస హెచ్‌ఎం జెసి రాజు అన్నారు. సంక్రాంతి పర్వదిన నేపథ్యంలో ఉపాధ్యాయులు తెలుగు దనం ఉట్టిపడేలా సాంప్రదాయ బద్ధమైన దోతీ, కండువాలతో వస్త్రాధారణ చేసి సందడి చేశారు.ఈ సందర్భంగా జె సి రాజు ఉపాధ్యాయులను అభినందిస్తూ విదేశీ సంప్రదాయాల మోజులో పడి మన తెలుగు సంప్రదాయాలను కనుమ రుగయ్యేలా చేసుకుంటున్నామని అన్నారు. సాంప్రదాయాలను అనుసరిం చేలా, కాపాడుకొనేల విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు..బాలలే సాంప్రదాయ పరిరక్షణకు వారసులని పాఠశాల స్థాయినుండే తెలుగుభాష, ఆచారాలు, సంప్రదాయాలు తెలుగు పండుగలపై అవగాహన విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు.కుటుంబాల్లో పిల్లలకు తల్లితండ్రులు మార్గ నిర్దేశం చేయాలన్నారు.ఉపాధ్యాయులు భాను ప్రకాష్, మురళి, రామ చంద్ర, మురళి, విద్యార్థులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే కోళ్ల

విశాలాంధ్ర-శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. ఎస్.కోట పట్టణంలోని టీడీపీ సీనియర్ నాయకులు మోపాడ చిన్ని కృష్ణ ఆహ్వానం మేరకు వారి ఇంటికి కనుమ పండుగ సందర్భంగా ముఖ్య అతిధులుగా మాజీ ఎమ్మెల్యే లలితకుమారి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్ హాజరయ్యారు. అనంతరం ప్రజలందరికీ కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శృంగవరపుకోట గ్రామంలో టీడీపీ రాజకీయ ప్రస్తావనలు గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ టీడీపీ పేదల పార్టీ అని గుర్తు చేశారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ గెలుపుకోసం నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా కష్టపడి పని చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమనాజి, కొత్తవలస టీడీపీ సీనియర్ నాయకులు పొట్నూరు వెంకట రత్నాజీ, గొంప దుర్గా ప్రసాద్, రాష్ట్ర ఐటీడీపీ కార్యదర్శి చక్కా కిరణ్‌కుమార్, సీనియర్ నాయకులు వసంత సత్యారావు, మోపాడ చిన స్వామినాయుడు, గనివాడ అప్పారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరాలపై దాడులు

విశాలాంధ్ర-భామిని: సంక్రాంతి పండుగ వేళ గ్రామాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై పోలీసులు దాడులు నిర్వహించి భారీగా నగదును స్వాధీనం పరచుకున్నారు. సంక్రాంతి పండుగ వేళ గ్రామాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరాలపై సమాచారం తెలుసుకున్న పోలీసులు దాడులు చేపట్టారు. బత్తిలి పాత కాలనీ,భామిని,పలు గ్రామాల్లో దాడులు నిర్వహించగా నగదును స్వాధీనం చేసుకుని 20మంది పై కేసు నమోదు చేసినట్లు ఎస్. ఐ అమ్మనారావు తెలిపారు.

పేదలకు, వృద్ధులకు చిరంజీవి వస్త్రదానం

విశాలాంధ్ర-రేగిడి: రేగిడి ఆమదాల వలస మండలం లోని లింగాలవలస గ్రామానికి చెందిన అడపా చిరంజీవి నాయుడు తన తల్లి సీతమ్మ జ్ఞాపకార్థం సంక్రాంతి, కనుమ సందర్భంగా 200 మంది పేద వృద్ధులకు, దివ్యాంగులకు సోమవారం వస్త్రదానం చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా లింగాలవలస, చిన లింగాలవలస, తోకల వలస, వావిల వలస గ్రామాలకు చెందిన పేదలకు ఏటా లక్ష రూపాయల వ్యయం తో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు సైలాడ రాంబాబు, గార రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.రాజాం లో వెల్డింగ్ షాపు నిర్వహిస్తూ పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న చిరంజీవి ని పేదలు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

సంతృప్తినిస్తోన్న సామాజిక సేవ

విశాలాంధ్ర-రామభద్రపురం: ప్రతి ఒక్కరూ సామాజిక సేవచేయాలని మం డల కేంద్రం కూరాకులు వీధికి చెందిన విశ్రాంతి ఉపాధ్యాయులు తూముల దాల్నాయుడు అన్నారు. సామాజిక కార్యక్రమంలో భాగంగా సోమవారము లక్ష రూపాయలు విలువ చేసే చీరలు, దుప్పట్లు, గ్రామంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు సామాజిక సేవ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఉన్నదాంట్లో ఎంతోకొంత ప్రజలకు పంపిణీ చేయడం వలన సంతృప్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైంటిస్ట్ తూముల గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కొండగుళ్లు బ్రహ్మ లింగేశ్వర స్వామి తీర్థ మహోత్సవం
పోటెత్తిన భక్తజనం, భారీగా మొక్కులు చెల్లింపు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని గుడివాడ,ఆకుల సీతంపేట, కరకవలస, చామలాపల్లి, గ్రామాల నడుమ ఏకశిలపై వెలసిన కొండ గుళ్ళ బ్రహ్మ లింగేశ్వర స్వామి తీర్థ మహోత్సవం సోమవారం వైభవోపేతంగా సాగింది. సంక్రాంతి పండగ అనంతరం కనుమనాడు సాగే ఈ తీర్థ మహోత్సవం పుర స్కరించుకొని మండల ప్రజలు వేలాదిగా తరలివచ్చి బ్రహ్మ లింగేశ్వర స్వామిని దర్శించుకోవడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటారు.జాకేరు,వేపాడ గ్రామాలకు చెందిన సింహాద్రి అప్పన్న భక్తులు తోడపెద్దులను కొండగుళ్ళకు తీసుకువచ్చి గిరి ప్రదర్శన చేపట్టారు.వీటిని చూసేందుకు జనాలు వేలాదిగా ఎగబడ్డారు.అలాగే మండలంలోని కృష్ణ రాయుడుపేట ఆరాధ్య దైవమైన కృష్ణస్వామి తీర్థ మహోత్సవం కూడా వైభవంగా సాగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు భారీ స్థాయి లో ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయగా ప్రజలు తిలకించారు.

ఎడ్ల పరుగు ప్రదర్శన దృశ్యం

సన్ గ్రీన్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-సీతానగరం: సన్ గ్రీన్ వారి ఆధ్వర్యంలో "సూర్య ఉత్సవ కమిటీ అధ్వర్యంలో జరిగిన సంక్రాంతి సంబరాలు ఘనంగ ముగిశాయి. మండలంలోనే గాక జిల్లాలో అత్యంత ప్రసిద్ధిచెందిన జోగమ్మపేటలోని శాండిల్ హిల్ రిసార్టులో నిర్వాహకులు శృతి, మరిశర్లరామారావు, నల్ల నాగభూషణం, గురూజీ భారత నంద మహరాజ్ ల ఆధ్వర్యంలో పండుగ మూడురోజుల పాటు అత్యంత వైభవంగా జరిగాయి. రంగోలి, బోగిపళ్ళు, కిడ్స్ ఫ్యాషన్ షో, సంక్రాంతి మహాలక్ష్మి, కైట్స్ ఫెస్టివల్, హైదరాబాద్ నితిన్- యష్ ఈవెంట్స్ వారితో సింగింగ్, గ్రూప్ డాన్స్, వివిధ కార్యక్రమాల్ని నిర్వహించారు. బొబ్బిలి, పార్వతీపురం, రాయగడ తదితర దూర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున యువతీ యువకులు విచ్చేసి పాల్గొన్నారు. ఇక్కడ రిసార్ట్ ను ఆదరిస్తున్న వారందరికీ సన్ గ్రీన్ అధినేత శృతి,మరిశర్ల రామారావు నాయుడు, మరిశర్ల కృష్ణమూర్తి, నల్ల నాగభూషనలు కృతజ్ఞతలు తెలిపారు.

ఎనిమిది మంది పందెంరాయుళ్ల అరెస్టు



విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో దబ్బ గడ్డి గ్రామంలో సంక్రాంతి, కనుమ సందర్భంగా కోడిపందాలు జరుగుతున్న విషయం తెలుసుకొని మక్కువ ఎస్ఐ పైడ్రాజు, అతను టీం తో అటాక్ చేశారు 8 మందిని అదుపులో తీసుకున్నారు ఆరు కోడిపుంజులు 10.700 నగదు ఎనిమిది మందిని కేసు ఫైల్ చేశామని మక్కువ ఎస్ఐ పైడ్రాజు గారు తెలియపరిచారు.

తాళ్లబురిడీలో జాతీయ యువజన ఉత్సవాలు



విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని తాళ్లబురిడీ గ్రామంలో ఆదివారం శ్రీ వింజమ్మ తల్లి యువజన సేవ సంగం ఆధ్వర్యంలో గ్రామీణ గ్రంధాలయం లో జాతీయ యువజన ఉత్సవాల్ను ఘనంగా జరిగాయి వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఇందులో భాగంగా 2022 సంవత్సరంలో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అల్లునారాయణరావు, బెత ప్రవీణ్ లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంగ%శీ% అధ్యక్షులు డి. లక్ష్మ నాయుడు, పి.సత్యనారాయణ, సభ్యులు వై. పారినాయుడు, వి. చంద్రశేఖర్, బి. గణేష్ బి. ప్రసాద్ లు యువజన సంఘం సభ్యులు అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అతిదిలు గా మర్రపు వాసుదేవరావు, చింతల అప్పలనాయుడు గారు పాల్గొన్నారు. సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించి పలువురిని రంజింపచేసాయి. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ వింజమ్మ తల్లి సేవ సంఘం ఇటువంటి సామాజిక కార్యక్రమాలు చేయడం ఎంతో ఆనందంగ్గా ఉందని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ప్రతి ఏడాది ఈ విధంగా యువజన ఉత్సవాలు నిర్వహించి సంక్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి స్వగ్రామానికి వచ్చిన వారితో ఈ విధంగ్గా చేయడం గ్రామ ఐక్యతకు తోడ్పడుతుందని అన్నారు. ఉద్యోగం నూతనంగా వచ్చిన వారికి ప్రతి ఏటా సన్మానించడం వల్ల వారిని పలువురు ఉద్యోగాలు సాధించడానికి దోహదపడుతుందని అన్నారు.

ఘనంగా సంక్రాంతి, కనుమ పండుగలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో సంక్రాంతి, కనుమ పండగలను ఆది సోమవారాల్లో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున నిద్రలేచి ప్రజలు నాన్న పాణాలు చేసి కొత్త దుస్తులను ధరించి దేవునికి ప్రార్థించుకున్నారు. ప్రతి ఇంటికి పేరంటాలను పిలిచి వారి పూర్వపు దేవుళ్ళను మరణించిన కుటుంబ సభ్యులను స్మరిస్తూ ప్రత్యేక పూజలను అర్చకులతో నిర్వహించారు ఆలయాల్లోకి భక్తులు వెళ్లి పూజలు చేసి తీర్థ ప్రసాదములను స్వీకరించారు అన్ని గ్రామాల్లో దూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు స్వగ్రామంలో పిల్లలు పెద్దలు అందరూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు అదేవిధంగా నర్సిపురం బాలగోడబ వెంకంపేట చిన్న బండపల్లి ఎమ్మార్ నగరం సంగం వలస గంగాపురం కవిటిభద్ర ములగ డోకిశిలా డీకే పట్నం గోచక్క జముదాల బందలప్పి పులిగుమ్మి పుట్టూరు పెద్ద బడపల్లి కృష్ణ పల్లి పెదమరికి గోపాలపురం వెంకట్రాయుడిపేట తదితర గ్రామాల్లో ముగ్గుల పోటీలు ఆటల పోటీలు గంగిరెడ్డులు తిరగడం వివిధ సాంస్కృత కార్యక్రమాలకు వేషధారులతో సంక్రాంతి పండుగను జరుపుకున్నారు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-బెలగాం : పండుగకు సొంతవూరు వచ్చి స్నేహితునితో కలసి మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాడెక్కాడు, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. పార్వతీపురం పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి గరుగుబిల్లి మండల కేంద్రానికి చెందిన వావిలపల్లి గౌరి శంకర్రావు గరుగుబిల్లిలో వాలంటీర్ గా పనిచేస్తున్నాడు. తన స్నేహితుడు చిట్టి రఘువర్మ (24) హైదరాబాద్ లోని ఫార్మా కంపెనీలో పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండుగకు గ్రామానికి వచ్చాడు. స్నేహితులిద్దరూ కలిసి మోటార్ సైకిల్ పై పార్వతీపురం వచ్చి తిరిగి ఇంటికి వెళ్తుండగా రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిపై రోడ్డు ప్రక్క ఫుట్ పాత్ ను ఢీకొని పడిపోవడంతో అక్కడ ఉన్న పూలకుండీ తలకు తగిలి రఘు తలకు తీవ్ర గాయాలయ్యాయి. గౌరి శంకర్రావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. గమనించిన స్థానికులు వెంటనే 108 ద్వారా పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొద్దిసేపటికే రఘు మృతిచెందాడు. గౌరి శంకర్రావు పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం నిమిత్తం విశాఖపట్నం రిఫర్ చేశారు. రఘు మృతదేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించారు. సోమవారం పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అందచేశారు. పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసు స్టేషన్ ఎస్ఐ ఫక్రుద్దీన్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-బెలగాం : రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందగా ఒకరికి గాయాలైన సంఘటన జరిగింది. పార్వతీపురం పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వైకేఎం కాలనీకి చెందిన పప్పు అప్పారావు విశాఖపట్నం గంట్యాడలో కూలి పనిచేస్తున్నాడు. తన చెల్లెలు లక్ష్మి అనారోగ్యం కారణంగా స్థానిక కర్షక మహర్షి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. ఆదివారం ఉదయం తన తల్లి పప్పు పార్వతమ్మను (60) తీసుకొని మోటార్ సైకిల్ పై ఆసుపత్రికి వెలుతుండగా వైకేఎం కాలనీ ఎస్పీ కార్యాలయం రోడ్డు కూడలి వద్ద మోటార్ సైకిల్ స్కిడ్ అయి క్రింద పడిపోవడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్పందించిన స్థానికులు వెంటనే పార్వతీపురం జిల్లా ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించారు. చికిత్స పొందుతూ కొద్దిసేపటికే పార్వతమ్మ మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పట్టణ ఎస్ఐ ఫక్రుద్దీన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధాన్యంకొనుగోలు లక్ష్యాన్ని పెంచండి
నాన్ ఫోర్ట్‌ఫైడ్ బియ్యాన్ని కొనుగోలుకు చర్యలు తీసుకోవాలి : రైతుసంఘం డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం: పార్వతీపురం మన్యంజిల్లా కొత్తగా ఏర్పడిన మొదటి ఏడాది అధికారుల నిరంతరకృషి, పర్యవేక్షణ, ప్రజాప్రతినిదులు, రైతులు, మిల్లర్ల సహకారంతో ధాన్యంకొనుగోలు ముమ్మరంగా సంక్రాంతి పండుగ వరకు సాగి లక్ష్యాలను చేరుకోవడంలో విజయం సాధించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్, పౌరసరఫరాల అధికారుల నిరంతర పర్యవేక్షణల వల్ల నిర్దేశించిన లక్షా 92వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంలో ఇంతవరకు లక్షా 80వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను కొనుగోలు చేసి ఎక్కువమంది రైతులకు కూడా సంక్రాంతి పండుగ ముందే చెల్లింపులు చేశారు.ఇంతవరకు బాగానే ఉన్న ఇప్పుడే అసలైన సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని చెప్పవచ్చు. పార్వతీపురం, పాలకొండ నియోజక వర్గాల్లోని చాలాగ్రామాల్లో రైతులు వివిధ పనులవల్ల పండుగకు ముందు నూర్పులుచేయక ధాన్యం ఉండిపోవడంతో వాటికొనుగోలు ఎలా జరుగుతుందని రైతులు, రైతుసంఘం నేతలు ప్రశ్నిస్తున్నారు. జిల్లాలో అధికారుల నిర్దేశించిన లక్ష్యాలమేరకు 20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే ఇంకా కొనుగోలు చేయాల్సి ఉందనిఅధికారులు చెబుతుండగా, జిల్లాలో మాత్రం ఖచ్చితంగా మరో లక్షా20వేల మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వలు ఉన్నాయని స్పష్టంగా కనిపిస్తుంది. అధికారులు గతంలో వేసిన అంచనాలను ఖచ్చితంగా పునః పరిశీలన చేయాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతోపాటు రైతులు పండించిన పంటలో 60శాతంధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్పినదాన్ని కూడా పునః పరిశీలన చేయాలి. వాస్తవానికి రైతులు పండించిన పంటలో 95శాతం ధాన్యంను ఈప్రాంతంలో అమ్మకాలు చేయడాన్ని కూడా జిల్లాఅధికారులు గమనించాలి. దీంతోపాటు జిల్లాలో పెద్దఎత్తున బ్యాంకు గ్యారంటీలను మిల్లర్లుకట్టడంతో 1:4నిష్పత్తిలో ధాన్యం సేకరణకు అధికారులు అదేశాలు జారీచేయడంవల్ల కూడా త్వరితగతిన ధాన్యం కొనుగోలు ప్రక్రియచురుగ్గా జరిగింది.మిల్లర్లు ప్రతీ 100కేజీల బియ్యానికి ప్రభుత్వం ఇస్తున్న కేజీ ఫోర్ట్ ఫైడ్ కెనాల్ కలిపి ప్రభుత్వానికి బియ్యం సరఫరా చేయాలి. ఫోర్ట్ ఫైడ్ కెనాల్ బియ్యం ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అందజేయక పోవడంవల్ల పలుఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో మిల్లర్లకు ప్రభుత్వం నిబంధనలను సడలించి నాన్ ఫోర్ట్ ఫైడ్ బియ్యం సరాపరాకు అనుమతి ఇచ్చి మిల్లుల నుండి ప్రభుత్వం బియ్యాన్ని కొనుగోలు చేయాలని మిల్లర్లు కూడా డిమాండ్ చేస్తున్నారు.

ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయాలి
జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి

జిల్లాలో రైతులు పండించిన ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేయాలని శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం జిల్లాల రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బుడితి అప్పల నాయుడు డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు గ్రామాల్లో రైతుల వద్ద ధాన్యం నిల్వలు ఇంకా ఉన్నాయని చెప్పారు.వ్యవసాయ, రెవెన్యూ అధికారులు ఒక్కసారి గ్రామాల్లో పర్యటన చేసి వాస్తవాలు తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో రైతులను దళారులనుండి, మిల్లర్లు నుండి కాపాడాలని కోరారు. జిల్లాలోఉండే ధాన్యం నిల్వలను పూర్తి స్థాయిలో కోనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. విజయనగరం జిల్లాలో 3లక్షలమెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే ఇక్కడ లక్షా 92వేలని నిర్ణయించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. వెంటనే జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, పౌర సరఫరాల అధికారులు సకాలంలో స్పందించి కొనుగోలు లక్ష్యాలను పెంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పండుగ వేళ విషాదం
- వంశధార లో మునిగి ఒకరు,
- అనారోగ్యంతో మరొకరు మృతి

విశాలాంధ్ర-భామిని: సంక్రాంతి పండుగ వేళ ఆ ఇళ్లలో విషాదం, కుటుంబాన్ని పెద్ద దిక్కుగా పోషించాల్సిన వయస్సుకు వచ్చిన కుమారులు అనారోగ్యంతో ఒకరు మృతి చెందగా, నదిలో మునిగి మరో యువకుడు మృతి చెందారు. వివరాలోకి వెళ్తే భామిని గ్రామానికి చెందిన పోట్ల హరీష్ (29) ఇంజినీర్ విద్య పూర్తి చేసి ఉపాధి నిమిత్తం హైదరాబాద్ లో పనిచేస్తూ సంక్రాంతి కి ఇంటికి వచ్చి అనారోగ్యం తో ఆదివారం రాత్రి మృతి చెందాడు. చేతికి అందివచ్చిన కుమారుడు అకాల మృతితో తల్లిదండ్రులు పోట్ల మరియ దాస్, మరియమ్మ తీవ్రంగా రోదిస్తున్నారు. బాలేరు గ్రామంలో సంక్రాంతి పండుగకు చుట్టం చూపుగా స్నేహితులు ఇంటికి వచ్చిన ముర్ర పురోషోత్తం (26) తోటి స్నేహితులతో నదీ స్నానానికి వెళ్లి ఈత రాక మృతి చెందాడు. మృతుడు స్వగ్రామం కొత్త పుట్టుగా గ్రామం కవిటి మం డలం శ్రీకాకుళం జిల్లా బాలేర్ గ్రామ యువ కులతో హైదరా బాదులో ఉపాధి నిమిత్తం పనులు చేసుకుం టూ సం క్రాంతి పండుగకు తోటి స్నేహితులతో వచ్చి మృత్యు వాత పడ్డాడు. సమా చారం తెలుసుక ున్న ఎస్.ఐ వై అమ్మణ రావు, వి.అర్.వో గెళ్ళంకి వెంకటరమణ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం పాలకొండ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

ఫామ్ పాండ్ ఏర్పాటుతో రైతుకు మేలు

విశాలాంధ్ర-భామిని: ఫామ్ పాండ్ ఏర్పాటుతో నీటి సంరక్షణ కు దోహదపడనున్నాయి. కొండ వాగు, ఊట జలాలు నిల్వలు పెంపొందించుకుని రైతు సాగుకు దోహదపడే ఫామ్ పాండ్స్ గిరిజన రైతులు సద్వినియోగ పరచుకొవాలని వాసన్ సంస్థ క్లస్టర్ కో ఆర్డినేటర్ ముద్దాడ భార్గవి అన్నారు. ఎకరం పైబడే భూమి గల రైతులు ఫామ్ పాండ్ ఏర్పాటుతో నీటి లభ్యత ను పెంపొందించి పంటలు సాగుకు ఉపయోగించుకోవచ్చును. రైతు 20 వెడల్పు 20పొడవు 10 అడుగుల లోతులో ఏర్పాటు చేసుకుంటే నీటిని నిల్వ చేసుకున్నట్లైతే వర్షాభావ లేని సమయంలో వరి పంట చివరి దశలో ఉపయోగపడుతుందని, కూర గాయల సాగు,సుమారు 500, చేప పిల్లలు పెంచుకోవ చ్చును. వేసవిలో రైతులు పశువులకు తాగునీటి కొరత నివారించ వచ్చున్నారు. సీతంపేట ఐ.టి.డి. ఏ మండలాలు వీరఘట్టం, సీతంపేట, భామిని పరిదిలో గల సద్వినియోగ పరచుకోవాలని ఆమె కోరారు.

నీటినిల్వల కోసం ఫామ్‌పాండ్ ఏర్పాటు చేస్తున్న దృశ్యం

పేరుకు చినబాబు.. సేవల్లో మనసున్న పెద్దబాబు

ఏటా 500మంది రైతులకు వస్త్ర, అన్నదానం

విశాలాంధ్ర-జామి : ఆయన జామి రాజకీయాల్లో కీలక నేత.. వృత్తి రీత్యా విశాఖలో ఉంటున్నా తన సొంత గ్రామంలోని పరిస్థితిలను, తన అనుచరుల కష్టాలను నిత్యం పర్యవేక్షణ చేస్తునే ఉంటారు. వారికి అండగా ఉంటారు. అతనే మాజీ ఎంపిటిసి బండారు బుచ్చి అప్పారావు, అతనిని అందరూ చినబాబు అని పిలుస్తారు. అలాగే జామికి సంభందించి ఆలయాల అభివృద్ధికి, ఇతర సేవా కార్యక్రమాలకు ఆయన చేసే సహాయంకు అంతే ఉండదు. అదే నేపధ్యంలో ప్రతీ ఏటా జామిలోని కొత్తలవారి కోవెల ఏరియా లో ఉంటే 500మంది రైతులను ఎంపిక చేసి భోగిరోజున ఘనంగా సత్కరించి వారికి నూతన వస్త్రాలను,స్వీట్సు అందజేసి, వారికి భోజనం పెట్టి పంపిస్తారు. ఈఏడాది కూడా భోగి రోజునరాత్రి రైతులకు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తమ కుటుంబ సభ్యులతో రైతులకు సత్కారించారు. అంతేకాక పలువురికి ధన సహాయాన్ని చేసారు.లక్షలాది రూపాయలను ఖర్చు చేస్తున్నా ఎక్కడా ప్రచారం కూడా చేసుకోని ఉదార స్వభావం ఆయనది. దైవమే తనని నడిపిస్తోందని నమ్మిన ఆద్యాత్మిక వాది చినబాబు.. చినబాబు సేవలను జామి ప్రజలు ఎప్పటికీ మరచిపోరు.

టిటిడి, హిందూధర్మ ప్రచారపరిషత్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో గోపూజోత్సవం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పట్టణం లోని టిటిడి ప్రాంగణంలో కనుమ పండగ సందర్భంగా దేవస్థానం ఆదేశానుసారం టిటిడి, హిందూధర్మ ప్రచారపరిషత్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో గోపూజోత్సవం నిర్వహించారు. శ్రీవేంకటే శ్వరస్వామి ఆలయ అర్చకులు పాణంగిపల్లి నరసింహాచార్యులు భక్తులచే గోవులకు పూలు అలంకరణలు, నూతనవస్త్రాలు అలంకరించి పూజలు నిర్వహించారు. గిమాతచుట్టూ ముమ్మారు ప్రదక్షిణలు గావించిన భక్తులు గోవుకు బియ్యం, బెల్లం, అరటిపండ్లు ఆహారంగా అంద జేశారు. టిటిడి ప్రోగ్రాం ఆఫీసర్ జె.శ్యామ్ సుందర్ ఈ సందర్భంగా మాట్లా డుతూ దేవస్థానం ప్రతిఏటా గోపూజ నిర్వహిస్తోందన్నారు. సమస్తదేవత లు కొలువైన గోవులను సేవించడంద్వారా దేవతలు పితృదేవతలు ఆశీస్సులు పొందగలని అన్నారు.అర్చకులు నరసింహ చార్యులు గోపూజ విశిష్టత తెలిపారు.

పని సర్దుబాటు విధానాన్ని రద్దు చేయాలి

ఫ్యాప్టో జిల్లా చైర్మన్ ధనుంజయ నాయుడు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఉపాధ్యాయులకు పని సర్దుబాటు విధా నాన్ని రద్దుచేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో జిల్లా చైర్మన్ వేములపల్లి ధనంజయ నాయుడు అన్నారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీలు, ప్రమోషన్లు ప్రక్రియ కోర్టులో ఉందని నెపంతో ఎటువంటి సర్వీసు రూల్స్ ను పాటించకుండా ఉపాధ్యా యులకు తాత్కాలిక పనిసర్దుబాటు చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. గతంలో ఇచ్చిన పదోన్నతులు చేపట్టకుండా అక్టోబర్ 2022 లో విల్లింగ్ ఇచ్చిన వారికి పదోన్నతులు ఇవ్వకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తూ డీఈఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులకు పదోన్నతులు విషయంలో కొత్తరకం ఇబ్బందులు పెట్టకుండా పాత విధానంలోనే పదోన్నతులు జరపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలు మరింత ఉధృతంచేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కో చైర్మన్ యు గోవిందరావు, డిప్యూటీ సెక్రటరీ జనరల్ ఎస్ మురళీమోహన్రావు , ఎస్ బాలకృష్ణ రావు, ఎస్ శ్రీనివాస పట్నాయక్, కార్యదర్శి బి నర్సింగరావు, కోశాధికారి పి శ్రీనివాసరావు తోపాటు వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

రావికోన పంచాయితీలో ముగ్గులు, ఆటల పోటీలు

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్ : సంక్రాంతి, కనుమ సందర్భంగా ఆదివారం సోమవారం మండలం లోని రావికోన పంచాయతీ పరిధిలో గల కొత్తవలస రంగాల గూడా గిరిజన గ్రామాలలో ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో విజేతలకు రావికోన సర్పంచ్ కే రామస్వామి చేతుల మీదుగా చీరలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో చిన్నపిల్లల నుండి పెద్దవారు వరకు కూడా సపోర్ట్ చేయాలని అన్నారు. అలాగే భవిష్యత్తులో ఎస్సే రైటింగ్ డిబేటింగ్ ఆటలు పాటలు అన్నీ కూడా ఆడించే ప్రయత్నాలు చేయాలని అన్నారు అలాగే రావికోన పంచాయతీ పరిధిలో గల ఏడు గ్రామాలు యూత్ కి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది మొత్తం పది టీములు పాల్గొనక అందులో విజేతలుగా రావికొన గ్రామ యూత్ నిలిచారు విజేతలకు మెమోటాస్ ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది మొదటి గా గెలిచిన వారికి మెమోటాస్ తోపాటు 1500 రూపాయలు ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది అలాగే రెండో విజేతలకు మెమోటాస్ తోపాటు వేయి రూపాయలు బహుమతి ఇవ్వడం జరిగింది మొదటిగా వాలీబాల్ బంటు దాసు నిర్వాసితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సర్వీస్ చేసి ప్రారంభించి మరెన్నో ఆటలు ఆడించే ప్రయత్నాలు చేస్తామని చెప్పడం జరిగింది.

ఘనంగా జరిగిన కనుమ పండుగ

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని కనుమ పండుగఘనంగా జరిగింది. భోగీ మంటల బుగ్గితో పశువులకు బొట్టులని పెట్టి సంక్రాంతి పండుగ సందర్భంగా వండిన పిండి వంటలను పశువులకు తినిపించడం పలు గ్రామాల్లో కనిపించింది. కనుమ పండుగ సందర్భంగా సాయంత్రం పూట సువర్ణముఖి నదీ పరివాహక ప్రాంతాలైన కొత్తవలస, గెద్దలుప్పి, తామర ఖండి, చినభోగిలి,సీతానగరం, బుడ్డిపేట, అప్పయ్యపేట, లక్ష్మీపురం, చెల్లంనాయుడు వలస, బూర్జ, పెదఅంకలం, చినఅంకలం తదితర గ్రామాలకు చెందిన యువతీ యువకులు,మహిళలు పెద్ద ఎత్తున సువర్ణముఖి నదీ పరివాహక ప్రాంతం ఇసుక దిబ్బలు వైపు వెళ్లి ఆనందోత్సాహాలతో జరుపుకోవడం గమనార్హం.

ఘనంగా శ్రీసన్యాసేస్వర స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఉత్తరాంధ్ర జిల్లాల్లో పురాతన ఆలయంగా విరాజిల్లుతున్న ఎస్.కోట మండలం, ధర్మవరం శివారు శ్రీ సన్యాసేస్వర స్వామికి సోమవారం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంతానం లేని దంపతులు మధ్యాహ్నం నుంచి స్వామి వారికి ప్రత్యేక అభిషేక పూజలుచేశారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్ధ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ ఈఓ బి.శ్రీనివాస్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

వాడవాడలా సంక్రాంతి సందడి

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వావిలపాడు గ్రామం లో ఆదివారం రాత్రి 8. గంటలకు సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని గ్రామానికి చెందిన దిగువ వీధిలో యువకుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామా నికి చెందిన నాయకులు ఏర్పాటుచేసిన ప్రధమ బహుమతి వైసిపి నాయకుడు బోను సింహాద్రి నాయుడు (బోనబాబు) వారి ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన గ్రైండర్ నౌడు విజయలక్ష్మి కైవసం చేసుకున్నారు. అలాగే ద్వితీయ బహుమతి టిడిపి నాయకుడు గుంటపల్లి దేముడు నాయుడు ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన మిక్సింగ్ మిక్సర్ పొడుగు గంగాభవాని దక్కించుకున్నారు. అలాగే మూడవ బహుమతి సబ్బవరపు రమేష్ ఆర్థిక సహాయంతో ఏర్పాటుచేసిన ప్రజర్ కుక్కర్ అందించారు. కార్యక్రమం విజయవంతం చేసిన గ్రామ యువకులు మిడతాడ సతీష్.మిడతాడ శ్రీను(బి.ఎల్). మునూరు శ్రీనివాస్. బొబ్బిలి సింహాద్రి అప్పుడు. గుంటపల్లి అయ్యన్న. అంబటి సత్యారావు. బోను దుర్గారావు. కళ్ళెంపూడి చిరంజీవి, యువకులు పాల్గొన్నారు.

బొబ్బిలి : పాత బొబ్బిలి నాయుడు వీధిలో సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు. ఇది గత 25 ఏళ్లుగా సాంప్రదాయంగా జరుగుతున్న కార్యక్రమం. ఈ కార్యక్రమము రమేష్ నాయుడు ఆధ్వర్యంలో అమ్మవారి గది వద్ద నిర్వహించడం జరుగుతుంది. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అలాగే మొదటి 5 స్థానాలు కలిగిన వారికి ప్రత్యేక బహుమతులు ఇవ్వబడుతున్నాయి. ఈ సందర్భంగా సంక్రాంతికి వన్నె తెచ్చేది రంగవల్లు లేని కాబట్టి అలాగే సాంప్రదాయబద్ధమైన సంక్రాంతి ముగ్గులు తో మన సంస్కృతి ఫరిడవిల్లుతుందని ఈ సందర్భంగా రమేష్ నాయుడు అన్నారు. మహిళలందరూ ఉత్సాహంగా పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జేఎన్టీయూ విశ్రాంత ప్రొఫెసర్ పప్పల అప్పల నాయుడు, చోడిగంజి రవి, మిండి విజయ మోహన రావు, చోడిగంజి గాంధీ, సురేష్ అప్పికొండ సన్యాసిరావు పాల్గొన్నారు.

100మంది పేదలకు దుప్పట్లు పంపిణీ

శృంగవరపుకోట : ఎస్.కోట మండలం, కృష్ణాపురం గ్రామం లో శ్రీ షిర్డీసాయి మందిరంలో సంక్రాం తి సందం ్భంగా కమిటీ సభ్యులు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సుమారు 100 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసినట్లు కమిటీ అధ్యక్షుడు యాండ్రపు శ్రీనివాసరావు, సభ్యులు సింగంపల్లి శ్రీను, వారాది ఈశ్వరరావు, వారాది హర గోపాల్, కర్రి తాతారావు తదితరులు తెలియ జేసారు. ప్రతీ ఏటా సంక్రాంతి పండుగను పురస్కరిం చుకుని పేదలకు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

నిరుపేదలకు కాకరసోదరుల వితరణ

జామి : మండలంలోని విజినిగిరి గ్రామంలో కాకర సోదరులు ప్రతీ ఏటా సంక్రాంతిని పురస్కరించుకుని నిరుపేదలకు వస్త్రాల పంపిణీ చేస్తారు. అందులో భాగంగా ఈఏడాది తమ తల్లిదండ్రులు కాకరరాములు, ముత్యాలమ్మ లతోపాటు ఇటీవల మరణించిన తమ సోదరుడు కాకర గురునాయుడుల జ్ఞాపకార్థం వారి పేరుతో ఆదివారం వందమంది నిరుపేదలకు చీరలు, పంచెలు, తువ్వాల్లును పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో కాకరసోదరులైన ఐదుగురు అన్నదమ్ములు సన్యాసిరావు, అప్పారావు, సూర్యారావు,శ్రీనివాసు, చిన్నారావులు, వారి కుటుంబాలతోపాటు రెండు రోజుల ముందుగా తమ స్వగ్రామమైన విజినిగిరి వచ్చి పండగను ఆనందంగా జరుకుంటున్నారు. యేళ్ళ తరబడి ఈ ఆచారాన్ని కొనసాగిస్తున్న కాకర కుటుంబాన్ని చూసి గ్రామస్థులు అభినందిస్తున్నారు.

చీరలు పంపిణీ చేసిన టిడిపి నేత గొంప కృష్ణ.

వేపాడ: మండలంలోని దబ్బిరాజుపేట గ్రామంలో నియోజకవర్గపు తెలుగుదేశం పార్టీ నాయకుడు గొంప కృష్ణ వందమంది వృద్ధ నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సంక్రాంతి పండగను పురస్కరించుకొని నిరుపేద మహిళలకు ఈ చీరలను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు సార థ్యంలో నిర్వ హించిన గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సేవ చేయాలన్నదే తన ఉద్దేశ్యమని తెలిపారు. నిరుపేద రైతు కుటుంబం నుంచి వచ్చిన తనకు రైతులు పేదలు కష్టాలు తెలుసునని అన్నారు.రైతులు నిరుపేదలంటే తనకు ఎనలేని ప్రేమని పేర్కొన్నారు.గ్రామానికి చేరుకున్న కృష్ణకు గ్రామ పెద్దలు వైకే నాయుడు,తాడి కృష్ణప్రసాద్ మాస్టర్, ఏడువాక సన్యాసిరావు,తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.ఎస్సీ కాలనీకి చేరుకున్న గొంప కృష్ణ తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు,నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి,యువ నాయకుడు శానాపతి గణేష్, మండల తెలుగు యువత అధ్యక్షుడు ముక్కా రామకృష్ణ,ఆతవ రమణ, శానాపతి అప్పారావు, అర్జునరావు, అప్పలసూరి తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం: మండలంలోని మరిపి వలస లో మాజీ ఎంపిపి బొంగు వరలక్ష్మి, మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు సంక్రాంతి పండుగ సందర్భంగా పంచాయతీ లోని నిరుపేద మహిళలకు 120చీరలను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బొంగు శ్రీకాంత్ సాహితీ, ప్రశాంత్ ఝాన్సీలు పాల్గొన్నారు. మండల కేంద్రం లోని జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి, వాసవీ రీజనల్ చైర్మన్ మమ్ముల విశ్వేశ్వరరావు సీతానగరం, చినభోగిలి గ్రామాల్లో నిరుపేదలకు చీరలు పంపిణి చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా పలు సేవా కార్యకమాలు నిర్వహించారు.

ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు

సీతానగరం: మండలంలోని పెదభోగిలి గ్రామ పంచాయతీలో సంక్రాంతి పండుగ సందర్భంగా పెద బోగీల కాలనీలో సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ, గరికయ్యల ఆధ్వర్యంలో నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇదే పంచాయతీలోని ఆవాస గ్రామం బుడ్డిపేట గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో విజేతలకు ఉప సర్పంచ్, ఎల్ వి ఆర్ సంస్థ అధినేత అరవింద్ బహుమతులు అందజేశారు.

పండుగపూట సైతం.. జిల్లెళ్ళమూడి అమ్మసేవాసమితి అన్న ప్రసాద వితరణ

మన్యం జిల్లాలో నిరాటంకంగా 530రోజు కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం: ఈప్రాంతంనుండి అప్పట్లో ఎక్కువ మంది పదోతరగతి చదువు పూర్తయిన తరువాత జిల్లెళ్ళమూడి అమ్మసమక్షంలో ఉండే మాతృశ్రీ ఓరియంటల్ కళాశాల, జిల్లెళ్ళమూడిలో బాషా ప్రవీణ, విద్యా ప్రవీణ కోసం 40సంవత్సరాల క్రితం చదువుకోవడానికి వెళ్లి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి శిక్షణలు పూర్తి చేసుకొని అనంతరం తెలుగుఉపాధ్యాయులుగా వివిధ ప్రాంతాలలో వారు సేవలు అందజేసారు.వారిలో ఎక్కువ మంది పదవీవిరమణ చేసి పార్వతీపురం ప్రాంతములో స్థిర నివాసం ఏర్పరుచు కున్నారు. పదవీ విరమణ చేసిన తెలుగు ఉపాధ్యాయులు జిల్లెళ్ళమూడి అమ్మను ఆదర్శంగా తీసుకొని,ఆమెచెప్పిన మాట ప్రకారం నీకున్నది తృప్తిగాతిని యితరులకు ఆదరంగా పెట్టుకోఅన్న దానిని ఆచరిం చాలనే ఉద్దేశ్యంతో పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలో గతఏడాది ఆగస్టు ఆరున జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి, పార్వతీపురంపేరుతో ఒక సేవాసంస్థను స్థాపిం చారు. నాటినుండి పార్వతీపురం జిల్లాఆసుపత్రి ఆవరణలో రోజుకు వందమంది నుండి 150మంది వరకు రోజూ ఉచితంగాభోజనం అందిస్తున్నారు. రోజూ వివిధ ప్రాంతాల నుండి వస్తున్న రోగులకు,వారి సహాయకులు,అమాయక గిరిజనులకు, వృద్ధులకు,గర్భిణీ స్త్రీలకు ఇదిఎంతో ఉపయోగపడుతుంది. చివరకు ఇక్కడ ఆసుపత్రిలో సేవలు అందించే చిరు ఉద్యోగులు, ట్రైనీలుకూడా వీరి అన్న ప్రసాదంపై ఆధార పడుతున్నారు. ప్రారంభం నుంచి నిర్విరామంగా కార్యక్రమాన్ని కొనసాగి స్తున్నారు. గతమూడు రోజులుగా భోగీ సంక్రాంతి కనుమ రోజుల్లో కూడా ఆసుపత్రిలో వారు అందించే అన్న ప్రసాద వితరణను పలువురు అభినందించారు. కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభించడం ఎంతో సంతృప్తి నిస్తుందని జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి పార్వతీపురం వ్యవస్థాపకులు గంటేడ.చిన్నం నాయుడు,అధ్యక్షులు గంటేడ సోమేశ్వరరావులు చెప్పారు. అమ్మకుటుంబం పార్వతీపురం శాశ్వత సభ్యులుగా 80మందిని చేర్చుకోవడం జరిగిందని, ప్రతీ ఒక్కరూ నెలకు కనీసం వేయి రూపాయలు నుండి ఐదువేల రూపాయలు వరకు వీరంతా చెల్లిస్తూ కార్యక్రమాన్ని నడిపిస్తున్నారు. ఎంతోమందికి రోజూ ప్రేమగా ఆకలితీరుస్తున్న ఈనిరంతర అన్నదానకార్యక్రమం పలువురి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతుందని,ఇంకాఅనేకమంది సేవా సమితిలో చేరడానికి ఉత్సాహం చూపిస్తున్నారని నిర్వాకులు చెబుతున్నారు. ఇందుకుగాను ప్రతి సభ్యుడు నెలకు వెయ్యి రూపాయలు విరాళంగా ఇస్తున్నారని తెలియజేశారు. దానితోపాటు మానవ సేవయే మాధవసేవగా భావించి స్థానిక ప్రజలుకూడా పెద్ద ఎత్తున సహకరిస్తూ వారి పుట్టినరోజులు ,పెళ్లిరోజులు తదితర కార్యక్రమాల సందర్భంగా ఆసుపత్రిలో అన్న ప్రసాద వితరణకు సహాయం చేస్తున్నారని చెప్పారు. ప్రారంభం నుండి ఇంతవరకు నిరంతరం, నిర్విఘ్నంగా నడిపిస్తూ 5వందలరోజులు పూర్తి చేయ గలుగుతున్నందుకి ఎంతో సంతోషంగా ఉందని జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి అధ్యక్షులు జి.సోమేశ్వర రావు,కార్యదర్శి జి.చిన్నంనాయుడులు చెప్పారు. ప్రతీరోజూ ఉదయం 11.30గంటలకే జిల్లాఆసుపత్రి వద్దకు సభ్యులు అంతాచేరుకొని ఒంటి గంట వరకు ఉండి ఆసుపత్రికివచ్చే ఎవరికకైన ఇక్కడభోజనం పెట్టడం జరుగుతుందని చెప్పారు. ఇది విశ్వజననని జిల్లెళ్ళమూడి మాకుప్రసాదించిన అనుగ్రహమని ,దీనిని నిరంతరంకొనసాగిస్తామని జిల్లెళ్ళమూడి అమ్మ సేవాసమితి సభ్యులు బడే.శ్రీరాములు, భవిరిపూడి.శ్రీరామమూర్తి నాయుడు, శీలంకి త్రినాథరావు,అడివి నాయుడు, గోర్జి.దాలినాయుడు బి.తిరుపతిరావు,తిరుపతి రావు,సిరికి.త్రినాథరావు, గంగు నాయుడు, బి గౌరునాయుడు, శేషగిరి రావు, సర్వేశ్వ రరావు, కృష్ణారావులు విశాలాంధ్రకు తెలియజేశారు. ఆసుపత్రి ఆవరణలో అమ్మా సేవాసమితి కార్యక్రమాలను జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి, డాక్టర్లు,ఆసుపత్రి సిబ్బంది, రోగులు,పార్వతీపురం పురప్రముఖులు అభినందించారు. తమ సేవలకు శాశ్వత భవనం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇవ్వాలని ఇప్పటికే స్తానిక ఎమ్మెల్యే జోగారావుకు కూడా వినతిపత్రాన్ని అందజేసామని తెలిపారు. ఆయన స్థలాన్ని కేటాయిస్తే సభ్యులు ఆర్థిక సహకారంతో భవన నిర్మాణం చేపట్టి కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తామని చెప్పారు. పదవీ విరమణ చేసిన తామంతా పదిమందికి అన్నదానం చేయడానికి చేపట్టిన కార్యక్రమానికిఎటువంటి అవరోధాలు లేకుండా జరుగుతుండటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. జిల్లెళ్ళమూడి నుండి విచ్చేసిన పలువురు కూడా ఇక్కడి కార్యక్రమాలను చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారన్నారు.

ఉగాది నాటికి స్వగృహం

మార్చి 22 న 34,505 ఇళ్లలో గృహప్రవేశాలు
కాలనీల్లో కోట్ల రూపాయలతో మౌలిక వసతుల కల్పన
అడుగడుగునా సహకారమందిస్తున్న ప్రభుత్వం

నిర్మాణంలో ఉన్న ఇల్లు

విశాలాంధ్ర-విజయనగరంః తెలుగు సంవత్సరాది ఉగాది నాటికి, పేదల సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. వచ్చే మార్చి 22 న జిల్లాలో 34,505 ఇళ్లలో గృహప్రవేశాలను నిర్వహించాలని, ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. వీటిలో ఇప్పటికే 18,320 ఇళ్లు పూర్తి కాగా, మరో 16,185 ఇళ్ల నిర్మాణం చకచకా జరుగుతోంది. ప్రభుత్వం ఇస్తున్న సంపూర్ణ సహకారంతో, తమ చిరకాల స్వప్నాన్ని నెరవేర్చుకొనే దిశగా లబ్ధిదారులు అడుగులు వేస్తున్నారు.

ఉగాది నాడు గృహప్రవేశాలు

నవరత్నాలు అమలులో భాగంగా, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి ప్రకటించిన పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం ఇప్పుడు ఇళ్లులేని పేదలపాలిట ఒక వరంగా మారింది. ప్రభుత్వమే స్థలాన్ని కొని, అన్ని వసతులనూ సమకూర్చి, ఇంటి నిర్మాణానికి ఆర్థికంగా కూడా సహకారాన్ని అందిస్తుండటంతో, ఇప్పుడు లబ్ధిదారులంతా ఇళ్ల నిర్మాణ పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో మొత్తం 77,205 ఇళ్లు మంజూరు చేయగా, వీటిలో 651 లేఅవుట్లలో 36,631 ఇళ్లు, 40,574 వ్యక్తిగత ఇళ్లు ఉన్నాయి. ప్రభుత్వం నిర్ణయించిన ముహూర్తం మార్చి 22న ఉగాది నాడు జిల్లాలో మొత్తం 34,505 ఇళ్లలో సామూహిక గృహప్రవేశాలు చేసేందుకు సమాయత్తమవుతున్నారు. వీటిలో ఇప్పటికే 18,320 ఇళ్ల నిర్మాణం పూర్తి అయ్యింది. మరో 16,185 ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. ఇంకో రెండు నెలలు గడువు ఉండటంతో, ఇవన్నీ గడువు లోగా పూర్తి చేయడానికి లబ్ధిదారులు నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జగనన్న ఇళ్ల నిర్మాణానికి, ఒక్కో ఇంటికి రూ.లక్షా,80వేలను ప్రోత్సాహకంగా ఇవ్వడంతోపాటు, డ్వాక్రా మహిళలకు అదనంగా రూ.35వేలను రుణంగా అందజేస్తోంది.

ఇసుక, ఇనుము, సిమ్మెంటు, 13 రకాల సామగ్రి సరఫరా

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం అడుగడుగునా ప్రోత్సహాన్ని అందిస్తోంది. ప్రతీ లబ్ధిదారుడికి సుమారు రూ.5 లక్షలు నుంచి రూ.6 లక్షలు విలువైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతోపాటుగా, 651 లే అవుట్లలో పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలను కల్పించడమే కాకుండా, ఇళ్లను ఎలాగైనా పూర్తి చేయాలన్న లక్ష్యంతో, నిర్మాణానికి కావాల్సిన ఇసుకను లేఅవుట్‌లోనే ఉచితంగా సరఫరా చేస్తున్నారు. సిమ్మెంటు, ఇనుము కూడా అక్కడే తక్కువ ధరకు అందజేయడం జరుగుతోంది. ఇవి కాకుండా అవసరమైన వారికి సిమ్మెంటు ద్వారబంధాలు, తలుపులు, కిటికీలు, కిటికీ రెక్కలు, ఎలక్ట్రికల్ సామాన్లు, స్టీల్ యాంగ్యులర్స్, ఒరిస్సా పాన్స్, పెయింట్స్, పైకప్పు రేకులు, టాయిలెట్ తలుపులు, వాటర్ స్టోరేజ్ ట్యాంకు, శానిటరీ ఐటమ్స్, సున్నం, ప్రిల్ ఆర్ట్స్ తదితర 13 రకాల సామగ్రిని తక్కువ ధరకు అందజేస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 80,010 మెట్రిక్ టన్నుల ఇసుకను, 13,14,541 సిమ్మెంటు బస్తాలను, 12,81,101 కిలోల ఇనుమును లబ్ధిదారులకు అందజేశారు. ఇతర 13 రకాల సామగ్రిలో 9,848 వస్తువులను లబ్ధిదారుల కోరిక మేరకు అందజేయడం జరిగింది.

మౌలిక వసతులకు పెద్దపీట

ఇళ్లు కాదు... ఊర్లు నిర్మిస్తున్నామన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి మాటలకు అనుగుణంగా, జగనన్న కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నారు. ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన నీరు, విద్యుత్, రహదారులను తాత్కాలిక పద్ధతిలో యుద్ధప్రాతిపదికన నిర్మించారు. చాలాచోట్ల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, జగనన్న కాలనీల్లో శాశ్వత ప్రాతిపదికన మౌలిక వసతుల కల్పన జరుగుతోంది. ముందుగా, ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి అనుగుణంగా బోర్లు తవ్వకం, తాత్కాలిక విద్యుత్ సరఫరా కోసం స్తంభాలు ఏర్పాటు, స్థంబాలను ప్రక్కకు జరపడం, అంతర్గత గ్రావెల్ రోడ్లు, అప్రోచ్ రోడ్ల నిర్మాణం తదితర వాటికోసం, ఒక్క గృహ నిర్మాణ శాఖ ద్వారా సుమారు రూ.162.22కోట్లు ఖర్చు చేయగా, ఇంకా విద్యుత్ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, డ్వామా, మున్సిపాల్టీలు, పబ్లిక్ హెల్త్, పంచాయితీరాజ్ తదితర శాఖలు కోట్లాదిరూపాయలను ఖర్చు చేసి మౌలిక వసతులను కల్పించడం జరిగింది. లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం చివరిదశకు చేరుకోవడంతో, శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ లైన్లు, వీధి దీపాలు, ఇంటింటికీ త్రాగునీరు, రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. పలు కాలనీల్లో ఇప్పటికే విద్యుత్ సదుపాయం, జలజీవన్ మిషన్ పథకం క్రింద ఇంటింటికీ త్రాగునీటి సరఫరా పనులు ప్రారంభమయ్యాయి.

వైభవంగా శ్రీగంగమాంబ తల్లి తీర్ధ మహోత్సవం

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘురాజు

విశాలాంధ్ర -శృంగవరపుకోట: ఎస్.కోట మండలం మామిడిపల్లి గ్రామ దేవత శ్రీగంగమాంబ పేరంటాలు తల్లి తీర్ధ మహోత్సవం అంగరంగ వైభవంగా సోమవారం జరిగింది. ఈ ఉత్సవంలో కుటుంబసభ్యుల సమేతంగా పాల్గొని, అమ్మవారిని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, వైస్ ఎంపీపీ సుధారాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ ఉత్సవంలో సర్పంచ్ చిట్టిపోలు మంగ, ఎమ్పీటీసి గుమ్మడి సన్యాసప్పడు, ఉప సర్పంచ్ కిలారి గణేష్, మాజీ సర్పంచ్ చిట్టిపోలు రమణ, ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, వి.ఆర్.పేట ఎంపిటిసి రామచంద్రరావు, స్కూల్ కమిటీ చైర్మన్ తగరంపూడి రమణ, స్థానిక నాయకులు చిట్టిపోలు కృష్ణ, దేముడుబాబు, నాయుడు, మాజీ సర్పంచులు పోతయ్య, కె.వెంకటరావు, బుజ్జి, గోపాలపల్లి వార్డు మెంబరు వెంకట గణేష్, నాయకులు ధర్మవరం మండా జోగారావు మాస్టారు, రేవళ్ళపాలెం రామకృష్ణ, గంగరాజు, తిమిడి సతీష్, ధర్మవరం అశోక్, కిట్టు, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం: మండలంలోని తారాపురం గ్రామానికి చెందిన కూనిబిల్లి బొడియ్యా(42) ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడని బంధువులు తెలిపారు. ఈయన బొబ్బిలి గ్రోత్ సెంటర్ లో హెరిటేజ్ కంపెనీలో 8 సం లుగా ఉద్యోగీ గా పనిచేస్తున్నాడు. రోజువారి డ్యూటీలో భాగంగా విధులు ముగించుకొని కంపెనీ నుంచి ఆదివారం మధ్యాహ్నం ఇంటికి చేరుకున్నాడు. చేరుకున్న వెంటనే ఇంట్లోకి వెళ్లిన తర్వాత ఒక్కసారిగా కుప్పకూలిపో యీ ఆకస్మికంగా మృతిచెందాడు. ఈయనకు భార్య హేమ, కుమార్తెలు సాయి, జాన కేశ్వరి లు ఉన్నారు. ఇంటి పెద్దది కోల్పోవడంతో భార్య పిల్లలు తల్లిదండ్రులు, గ్రామస్తులు బోరున ఏడ్చారు. అలాగే పేదకుటుంబం కావడంతో ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో, ఆ కుటుంబాన్ని హెరిటేజ్ కంపెనీ వారు ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంలో గోపూజ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : హిందూ ధర్మంలో గోపూజ ప్రధానమైంది. సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ రెయ్యి శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. కనుమ పండుగ ను పురస్కరిం చుకొని పట్టణంలోని గూడ్స్‌షెడ్ శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం లో సోమవారం గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రెయ్యి శంకర్ రెడ్డి మాట్లాడుతూ కనుమ రోజున పవిత్రమైన గోమాత ను ప్రతీ ఒక్కరూ పూజించాలని సూచించారు. ఆలయ అర్చకులు సోమశేకర్ శర్మ శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శోభారాణి, సోమశేకర్ శర్మ, అనంతలక్ష్మి, రుజుతా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు..

చంద్రబాబు నాయుడుని సీఎంను చేసేవరకు కష్టపడి పనిచేద్దాం

టీడీపీ నేత గొంప కృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చేసేవరకు గ్రామాల్లో వుండే నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, అందరం కలిసి పనిచేద్దామని తెలుగుదేశం నేత గొంప కృష్ణ అన్నారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన గంగమాంబ పేరంటాలు తీర్థమహోత్సవంలో గొంప కృష్ణ పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామం లోని ముఖ్య నాయకులను కలుసుకున్నారు. అనంతరం గొంప కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ప్రజలకు గోరంత ఇచ్చి కొండంత పన్నులు దాచుకుంటున్న విధానం వివరించాలని కోరారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు పూర్తిస్థాయిలో వివరించాలని సూచించారు. ప్రజావ్యతిరేక సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్య క్రమంలో టిడిపి విశాఖపార్లమెంటరీ ఉపాధ్యక్షుడు రాయవరపు చంద్రశేఖర్, మండల పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, గోపాల పల్లి సర్పంచ్ ఆడారి మహేశ్వరరావు ఎస్.కోట మాజీ వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

జేకే గుమ్మడ, మగ్గూరు, వీవీఆర్‌పేటలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-వంగర : మండలంలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. గ్రామాల్లో ఎంతో కోలాహలంగా,ఉత్సాహంగా, సంతోషంగా సంక్రాంతి మూడు రోజుల్లో పలు నృత్యాలు, కోలాహలం,ముగ్గులు పోటీలు,తదితర కార్యక్రమాలతో గ్రామాల్లోహెూరెత్తించారు. వీవీఆర్ పేట,మగ్గూరు,వంగర,జేజేగుమ్మడ, తదితర గ్రామాల్లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. పండగ శోభ ను గ్రామాల్లో ఘనంగా మహిళలు చేశారు.గ్రామాల్లో ముగ్గులు పోటీల్లో మహిళలు పాల్గొని బహుమతులు పొందారు.కనుము రోజు సోమవారం వరకూ సంబరాలు ఎంతో ఘనంగా కొనసాగాయి.చాలా చోట్ల ముగ్గుల పోటీల రంగు రంగుల, రంగవల్లులతో యువతులు, మహిళలుఅందమైన ముగ్గులు వేస్తూ పండగకు ముందే కొత్త శోభను తీసుకు బోగి మంటలు, సంక్రాంతి ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, హరిదాసులకీర్తనలు,సాంప్రదాయ నృత్యాలతో ఎంతో వైభవంగా జరిగాయి. అమ్మాయిల నృత్యాలలు పలువురిని ఆకట్టుకున్నాయి. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలతో పురుషులు కూడా పాల్గొని,కలిసి ముగ్గులు వేసి, నృత్యం చేశారు. వీవీ ఆర్ పేటలో ప్రత్యేకంగా మహిళలు కోలాహలం తో గ్రామమంతా ఎంతో ఘనంగా చేపట్టిన కోలాహలం నృత్యాలు ఆకట్టుకున్నాయి.జేకే గుమ్మడ గ్రామంలో ఎంతో భక్తి శ్రద్ధలతో కృష్ణాలయంలో గోదా దేవి కల్యాణాన్ని జరిపించారు. ఇరు జంట్లు ఈ కల్యాణాన్ని సంప్రదాయ బద్ధంగా చేశారు. ఇందులో చాలామంది భక్తులు ఈ కల్యాణాన్ని తిలకించారు. గ్రామ పెద్ద మరిచర్ల గంగారావు మాస్టర్ ఆధ్వర్యంలో గ్రామ ముఖ్యఅతిథిగా ఎంపీపీ సురేష్ ముఖర్జీ వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వర రావు మండల నాయకులుతదితరులు పాల్గొన్నారు.కనుము రోజున నాగావళి నదీ పరివాహక గ్రామాల్లో సాయంకాలం వేలాదిమంది ప్రజలు ఇసుక దిబ్బలు పై సరదాగా సంబరాలు చేసుకూంటున్నారు.